**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం


MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల శుక్రవారం 3 జనవరి 2025 పేజీలు : 5 వెల : 2.00


## రైతులకు గుడ్ న్యూస్
## సంక్రాంతికే రైతు భరోసా




తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది.. రైతుభరోసా నగదును ఈ నెలలోనే ఇవ్వనున్నట్లు పేర్కొంది.. రైతు భరోసా అమలు పై కేబినెట్ సబ్ కమిటీ గురువారం భేటీ అయింది.రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. పంట పండించే ప్రతి రైతుకు రైతు భరోసా అందించాలనే ముఖ్య ఉద్దేశంతో క్యాబినెట్ సబ్ కమిటీ ప్రత్యేక సమావేశం నిర్వహించిదన్నారు. ఈ మేరకు సబ్ కమిటీ రైతు భరోసా అమలు కోసం ప్రత్యేకంగా దరఖాస్తులు స్వీకరించింది.. రైతుల నుంచి జనవరి 5 నుంచి 7 వరకు దరఖాస్తులు స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ తర్వాత ఫీల్డ్ సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ఆధారంగా సాగు భూముల వివరాలు ధ్రువీకరించి, జనవరి 14 నుంచి రైతు భరోసా అమలు చేయనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.సాగులో లేని భూములకు భరోసా లేదు..! పంట పండించే ప్రతి రైతుకు రైతుభరోసా ఇవ్వాలని కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. సాగులో లేని భూములకు రైతు భరోసా అందించకూడదని ప్రభుత్వం భావిస్తోంది. ధరణి పోర్టల్ ప్రకారం 1.53 కోట్ల ఎకరాల వ్యవసాయ భూమి ఉందని తేల్చగా, సాగులో లేని భూములను తొలగించిన తరువాత 1.30 కోట్ల ఎకరాలకు భరోసా అందించే అవకాశం ఉంది.

## భార్య వేధింపులు తట్టుకోలేక భర్త ఆత్మహత్య




భార్య వేధింపులతో బెంగళూరు టెక్కి అతుల్ సుభాశ్ సూసైడ్ ఉదంతం మరవకముందే మళ్లీ అలాంటి ఘటనే దేశ రాజధానిలో జరిగింది.ఢిల్లీలో ఫేమస్ అయిన వుడ్‌బాక్స్ కేఫ్ సహ వ్యవస్థాపకుడు పునీత్ ఖురానా(40) భార్య వేధింపులు భరించలేక మంగళవారం సాయంత్రం ఆత్మహత్య చేసుకున్నాడు. మోడల్ టౌన్‌లోని కళ్యాణ్ విహార్ ఏరియాలో ఉన్న ఇంటిలో సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకున్నాడు. మనికా జగదీశ్ పహ్వా అనే మహిళతో కలిసి పునీత్ ఖురానా ఢిల్లీలో వుడ్‌బాక్స్ కేఫ్ ప్రారంభించాడు. వీరిద్దరూ 2016 లో పెండ్లి చేసుకున్నారు. అయితే, వైవాహిక సమస్యలతో పాటు బిజినెస్?కు సంబంధించిన విబేధాలతో దంపతులిద్దరూ తరచూ గొడవ పడేవారని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. ఈ వివాదాల నేపథ్యంలో విడాకులు తీసుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. పునీత్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నామని.. అందులో దంపతుల గొడవకు సంబంధించిన16 నిమిషాల నిడివి గల కాల్ రికార్డింగ్ ఉందని వివరించారు. వ్యాపార ఆస్తుల విషయంలో ఇద్దరి మధ్య జరిగిన గొడవ జరిగినట్లు ఆధారాలు కూడా లభించాయని చెప్పారు. పునీత్ ఖురానా ఆత్మహత్య కేసులో ఆయన భార్య మనికా జగదీశ్ పహ్వాను అదుపులోకి తీసుకున్నామని పోలీసులు వెల్లడించారు. దర్యాప్తు కొనసాగుతున్నదని పేర్కొన్నారు. భార్య, ఆమె తల్లిదండ్రులు పెట్టే టార్చర్ వల్లే పునీత్ ఖురానా సూసైడ్ చేసుకున్నాడని అతడి కుటుంబ సభ్యులు కూడా ఆరోపిస్తున్నారు.

## తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలకు
## సిద్ధం కావాలి పొన్నం ప్రభాకర్




త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని మంత్రి పొన్నం ప్రభాకర్? కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని జిల్లెలగడ్డలో నిర్వహించిన హుస్నాబాద్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రతీ గ్రామంలో పార్టీ జెండాను ఎగరవేయాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఆర్టీసీ బస్సుల్లో ఇప్పటి వరకు రూ.126 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ , రూ.500కు గ్యాస్ అందిస్తున్నామని, ఇవి ఎవరికైనా రాకపోతే గ్రామాల్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. రైతుకు ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్?కే దక్కుతుందని చెప్పారు. ప్రభుత్వం ఇప్పటికే 55 వేల ఉద్యోగాలు భర్తీ చేసిందని తెలిపారు. త్వరలోనే గౌరవెల్లి కాల్వ పనులు పూర్తి చేసి సాగు నీరు అందిస్తామని చెప్పారు. హుస్నాబాద్ ప్రాంతం నుంచి ఇతర దేశాలకు ఉపాధి కోసం వెళ్లే వారికి టాంకాం కంపెనీ ద్వారా శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చేస్తామని హామీ ఇచ్చారు.ప్రభుత్వం నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిందని, లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతోందని తెలిపారు. త్వరలోనే ఇళ్ల పనులకు శంకుస్థాపన చేస్తామని చెప్పారు. అనంతరం క్యాంపు ఆఫీస్?లో మున్సిపల్? కౌన్సిలర్లు, టౌన్ ముఖ్య నేతలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఇటీవల యూత్?ఎన్నికల్లో గెలుపొందిన వారిని అభినందించారు. ఈ సమావేశంలో లైబ్రరీ చైర్మన్? లింగమూర్తి, సింగిల్?విండో చైర్మన్ శివ్వయ్య తదితరులు ఉన్నారు.

## మాంజా దారం గొంతు కోసింది




పతంగి మాంజా గొంతుకు కోసుకుని వ్యక్తి సీరియస్ అయ్యాడు. ఈ ఘటన భద్రాద్రి జిల్లాలో జరిగింది.చంద్రుగొండ మండలం గుర్రాయిగూడెం గ్రామానికి చెందిన ఏరువ కృష్ణారావు కొత్తగూడెం టౌన్ లో ప్రైవేటు జాబ్ చేస్తున్నాడు.బుధవారం అతడు బైక్?పై డ్యూటీకి వెళ్తుండగా.. కొత్తగూడెం టౌన్ రామవరం ఏరియాలో పతంగి మాంజా మెడకు తగలడంతో గొంతు కోసుకుపోయింది. దీంతో తీవ్ర రక్తస్రావమై కింద పడిన అతడిని స్థానికులు ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైనట్రీట్ మెంట్ కోసం ఖమ్మం పంపించారు. అక్కడ్నుంచి అతడిని కుటుంబసభ్యులు హైదరాబాద్ తీసుకెళ్లారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA


epaper

చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి

http://manavaartha.net


MANA VAARTHA


## మద్యం ప్రియులతో ఖజానాకు కిక్కే కిక్కు




నూతన సంవత్సర వేడుకలు అంటేనే విందు, వినోదానికి పెట్టింది పేరు. ఇప్పటికే పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో మద్యం విక్రయాల్లో రికార్డులు సృష్టించిన మద్యం ప్రియులు.తాజాగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మరో మైలురాయి చేరుకున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా మద్యం విక్రయాలు సరికొత్త రికార్డు లిఖించాయి. డిసెంబర్ 31కి ముందుగా వారం రోజుల్లో కోట్ల విలువైన సరుకు అమ్ముడుపోయింది. కొత్త సంవత్సరం వేడుకలు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రభుత్వ ఖజానాకు కిక్కెక్కించింది. ఒక్క రోజులోనే మద్యం ప్రియులు రూ. 100 కోట్లకు పైగా మద్యం తాగి మత్తు జోష్ లో తేలారు. కొత్త సంవత్సరం వేడుకల సందర్భంగా మద్యం అమ్మకాలు జోరుగా సాగి ప్రభుత్వ ఖజానాను నింపేశాయి. డిసెంబర్ 31.. ఒక్కరోజులోనే 100 కోట్లకు పైగా మద్యం అమ్మకాలు జరిగి సరికొత్త రికార్డు సృష్టించగా.. గత సంవత్సరంతో పోల్చితే ఈ అమ్మకాలు మూడింతలు పెరిగి రూ.100కోట్ల విలువైన మద్యం విక్రయాలు నమోదు చేశారు. ఇదంతా కేవలం ఒక్క రోజుల్లోనే కావడం గమనార్హం. కరీంనగర్ జిల్లాలో సుమారుగా 30 కోట్లకు పైగా మద్యం అమ్మకాలు జరుగగా జగిత్యాలలో రూ.24 కోట్లకు పైబడి అమ్మకాలు జరిగాయి. రాజన్న సిరిసిల్లా రూ.21 కోట్లకు పైగా అమ్మకాలు జరగగా పెద్దపల్లి జిల్లాలో 33 కోట్లకు పైగా మద్యం అమ్మకాలు జరిగి రికార్డు సృష్టించింది. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది అదనంగా రూ.75 కోట్లకు పైగా ఆదాయం సమకూరింది.

## రాష్ట్రస్థాయి సీఎం కప్ లో జగదేవ్పూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థి



**గజ్వేల్ జనవరి 02(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా జగదేవపూర్ ఆదర్శ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న జోష్ణ అండర్ 14 విభాగంలో జిల్లాస్థాయి పోటీలలో గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ ఈవెంట్లో 29 తేది న గచ్చిబౌలిలో జరిగిన ఈవెంట్ లో పాల్గొనడం జరిగిందాని పాఠశాల ప్రిన్సిపాల్ క్రీడాకాలనికి మెడల్, సర్టిఫికేట్ అందజేయడం జరిగింది. పిడి అనంతరాములు చారి మరియు ఉపాధ్యాయుల బృందం క్రీడాకారిణి అభినందించారు.

## జర్నలిస్టుల సమస్యలపై చలో కరీంనగర్

**-డి జె ఎఫ్ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయండి...**

**-డి జె ఎఫ్ మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు కుశనపెల్లి సతీష్...**

**లక్షెట్టిపేట, జనవరి, 2 ( మన వార్త రిపోర్టర్ మధు చారి)** డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మహాసభను ఈనెల 10వ తారీఖున కరీంనగర్ పట్టణంలో నిర్వహించిన నేపథ్యంలో సభను విజయవంతం చేయాలని డిజెఫ్ మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు కుశనపెల్లి సతీష్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు,ఈ సందర్భంగా లక్షెట్టిపేట మండల అధ్యక్షులు రాంపల్లి మధుచారి మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు మోట పలుకుల వెంకట్. సూచనతో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చేశామని కరీంనగర్లో జరుగు మహాసభను విజయవంతం చేయాలని వారు కోరారు.మంచిర్యాల జిల్లా జర్నలిస్ట్ సోదరులందరికీ ఆహ్వానము,సభను విజయవంతం చేదాం. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సందీప్ యాదవ్, భానుచందర్, తిరుపతి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైమ్ 9 కేలండర్ ఆవిష్కరణ ఎంపీ మద్దిరాజు రవిచంద్ర



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 2 ( మన వార్తా ప్రతినిధి)**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రైమ్ 9 న్యూస్ ఛానల్ 2025 నూతన సంవత్సర కేలండర్ ను ఆవిష్కరించారు.ఎంపీ రవిచంద్ర ఖమ్మం బురహాన్ పురంలోని తన క్యాంప్ కార్యాలయంలో గురువారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ (ఆర్జేసీ),సన్నిహితులు వెంకన్న గౌడ్,సత్తార్తి యాదగిరి, రాపర్తి రాజా,నానబాల హరీష్,ప్రైమ్ 9 సీనియర్ కరస్పాండెంట్ శెట్టి రజనీకాంత్ తదితరులతో కలిసి ఆవిష్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులకు సంఘీభావం



**-టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు వద్దేబోయిన శ్రీనివాస్...**

**మహబూబాబాద్ జిల్లా,జనవరి02(మనవార్త ప్రతినిధి)**

గత 23 రోజులుగా సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు టీఎన్జీవో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వద్దె పోయిన శ్రీనివాస్ సంఘీభావం తెలిపారు,అనంతరం తాను మాట్లాడుతూ గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మీరు గతంలో ఇచ్చినటువంటి మాటకి కట్టుబడి ఉండి 19 వేల సమగ్ర శిక్ష ఉద్యోగుల జీవితాల్లో వెలుగు నింపాలని కోరుకుంటూ విద్యా వ్యవస్థ చాలా కీలకమైంది సమగ్ర శిక్ష ఉద్యోగులు, విద్యా వ్యవస్థకు మూల స్తంభాలాంటివారన్నారు, అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్నటువంటి సమగ్ర శిక్ష ఉద్యోగులకి కచ్చితంగా న్యాయం జరగాల్సిందే జరగని పక్షంలో రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల్లో టీఎన్జీవో నాయకులు మరియు రాష్ట్ర అధ్యక్షులు మొత్తం కూడా సమగ్ర శిక్ష ఉద్యోగులకు అండగా నిలబడతాంమని ప్రభుత్వం దిగివచ్చేంత వరకు పోరాటం చేస్తాం అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు యాకూబ్ సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు మహంకాళి వీరన్న రాష్ట్ర నాయకులు భాస్కరరావు జిల్లా ప్రధాన కార్యదర్శి రవి 16 కేజీబీవీల ప్రత్యేక అధికార నీళ్లు మున్ని స్రవంతి సుమలత వివిధ విభాగాల ఉద్యోగులు అనిల్ ప్రభాకర్ బాబూలాల్ గణేష్ సాగర్ కల్పన రాజశ్రీ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు వేయి గొంతులు కు సంపూర్ణ మద్దతు




**-ఓయూ జేఏసీ నేత ప్రజాకవి దరువు అంజన్న...**

**మంచిర్యాల్ జనవరి 02 ( మనవార్త ప్రతినిధి ఎల్.మహేష్ )**

ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 3 న తలపెట్టిన లక్ష డప్పులు వేయి గొంతులు కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఓయూ జేఏసీ నేత ప్రజాకవి దరువు అంజన్న తెలిపారు. గురువారం మందమర్రి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 33 జిల్లాలోని బీసీ కవులు కళాకారులు న్యాయపోరాటమైన ఎస్సీ వర్గీకరణకు ఊరూరా సంపూర్ణ మద్దతు ప్రకటించాలని ఆయన పిలుపునిచ్చారు. మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాలుగా సుధీర్ఘ పోరాటం చేస్తున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం చేస్తున్న పోరాటం న్యాయమైనేదనని సుప్రీంకోర్టు అత్యున్నత న్యాయస్థానం ఎస్సీ వర్గీకరణ పై స్పష్టమైన తీర్పునిచ్చిందని ఆయన తెలిపారు. ఎస్సీ వర్గీకరణ పట్ల కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం సానుకూలంగా ఉన్నాయన్నారు. కొందరు మాల సామాజిక వర్గానికి చెందిన నాయకులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఇప్పటికైనా వారి ప్రయత్నాలు మానుకొని మందకృష్ణ మాదిగకు బేషరతుగా మద్దతు నివ్వాలని ఆయన కోరారు. ఫిబ్రవరి 3న జరిగే లక్ష డప్పులు వేయి గొంతులు కార్యక్రమానికి లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో తెలంగాణ కళా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నకిరేకంటి కిరణ్ కుమార్, ప్రజా సంఘాల నాయకులు సత్యం రెడ్డి, శశిధర్ రెడ్డి లు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన చీకటి కార్తీక్ నీ సన్మానించిన టీ.జే.ఎస్ నాయకులు శివ ప్రసాద్,ఏలూరి రాజు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 2 ( మన వార్త ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్ )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం విద్యానగర్ కాలనీ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కార్యాలయంలో టీ.జే.ఎస్ నాయకులు శివ ప్రసాద్, ఏలూరి రాజు నూతనంగా ఎన్నికైన యూత్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ నీ బోకె ఇచ్చి సన్మానించారు ఈ కార్యక్రమములో శివ ప్రసాద్,రాజు లు మాట్లాడుతూ కష్టానికి దక్కిన ఫలితం అత్యధిక మెజారిటీ తో గెలిచినందుకు సంతోషంగా ఉంది,కార్తీక్ మొదటి నుండి కూడా కష్టపడి పనిచేసే మనస్తత్వం నాయకులకు,కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారు,ఎవరికి ఏ కష్టం వచ్చిన ముందుడే వ్యక్తి కార్తీక్,యూత్ కి ఆదర్శంగా నిలుస్తాడు,యూత్ ఎన్నికలు జరిగే సమయంలో పగలు రాత్రి తేడా లేకుండా కష్టపడి పనిచేశాడు,రాబోవు రోజుల్లో మరెన్నో పదవులు అదిరోహ్టించాలని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంచం వెంకటేష్,మతిన్,మరియు నాయకులు పాల్గొన్నారు.

## బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

**-జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్...**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 2 ( మన వార్త ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్ )**

చిన్న పిల్లలతో ఎవరైనా వెట్టిచాకిరి చేయిస్తే క్రిమినల్ కేసులు నమోదు.బాల కార్మికులు కనిపిస్తే 1098,డయల్ 100కు సమాచారం అందించండి.

జనవరి 1 నుండి 31వ తారీఖు వరకు వరకు నిర్వహించే ఆపరేషన్ స్మైల్- లో భాగంగా పోలీస్ అధికారులు,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్,చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్,హెల్త్ డిపార్ట్మెంట్ మరియు వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సమావేశమయ్యారు. ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఈ సమావేశాన్ని నిర్వహించారు.జిల్లాలోని ఐదు సబ్ డివిజన్లయిన కొత్తగూడెం,పాల్వంచ,భద్రాచలం,ఇల్లందు,మణుగూరు లో 05 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సమన్వయంతో విధులు నిర్వర్తించి,జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం కోసం కృషి జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు.ఆపరేషన్ -స్మైల్ %శ×% కి సంబందించిన వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశ నిర్వహణతో పాటు,వివిధ విభాగాల అధికారులతో కలిసి ఆపరేషన్ స్మైల్-%శ×% పోస్టర్లను ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..అన్ని శాఖల సమన్వయంతో పనిచేసి ఆపరేషన్ స్మైల్ - %శ్రీ% కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని,18సంవత్సరాల లోపు తప్పిపోయిన, కిరాణం షాపులు, మెకానిక్ షాపులలో,హోటళ్లలో, ఫ్యాక్టరీ లలో పనిచేస్తున్న బాల కార్మికులను మరియు వదిలివేయబడిన పిల్లలను,రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి, వారికి అప్పగించడం లేదా చైల్డ్ కేర్ హోమ్ కు పంపించడం జరుగుతుందన్నారు.చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా బిక్షాటన మరియు వెట్టి చాకిరీ చేయించిన వారిపై నూతన చట్టాలను అనుసరించి క్రిమినల్ కేసులు నమోదు నమోదు చేయడం జరుగుతుందని ఎస్పి హెచ్చరించారు.బాలల హక్కుల సంరక్షణ ద్వారానే సంపూర్ణ మానవ అభివృద్ధి సాధ్యమవుతుందని,ఆ దిశగా అధికారులు సమన్వయంతో పక్కా ప్రణాళిక రుపొందించుకోని, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేలా చర్యలు చేపట్టాలని ఎస్పీ పేర్కొన్నారు.జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికుల కనిపిస్తే 1098, డయల్ 100కు లేదా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.చిన్నపిల్లలు వెట్టిచాకిరికి గురికాకుండా వారి ముఖాల్లో చిరునవ్వులు చిందించేలా ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని భాద్యతగా నిర్వర్తించాలని సూచించారు. తిరుపతి,నాగబిక్షం,రామకృష్ణ,సూర్యం,డివిజన్ వివిధ విభాగాల అధికారులు,సిబ్బంది,ఆపరేషన్ స్మైల్ టీంలు పాల్గొన్నారు.

## కరీంనగర్ అయ్యప్ప టెంపుల్ చైర్మన్ గా ఎన్నికైన అనిల్ కుమార్ గౌడ్



**ఇల్లంతకుంట జనవరి: 02 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు )**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం రేపక గ్రామానికి చెందిన యాగండ్ల అనిల్ కుమార్ గౌడ్ కరీంనగర్ అయ్యప్ప టెంపుల్ కు (దేవదాయశాఖ) చైర్మన్ గా ఎన్నికై గురువారం రోజున ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా,గ్రామ మాజీ ఎంపీటీసీ కాత సుమలత-మల్లేశం,పోతుగంటి రవీందర్,గూడ బాబు శాలువతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతు గత 35 సంవత్సరాల నుండి అయ్యప్ప స్వామి దీక్ష తీసుకుంటూ దైవ కార్యక్రమాలలో పాల్గొంటూ తోచిన విధంగా సేవ చేస్తూ దైవ సేవతోపాటు సామాజిక రంగాలలో పాటుగా కళా రంగంలో వివిధ రకాలుగా సేవలందిస్తూ ఎన్నో కార్యక్రమాలలో పాల్గొనడం జరుగుతుంది అని మన అయ్యప్ప దేవాలయం స్థాపించడానికి ముందు నుండే అయ్యప్ప సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ దీక్షను ప్రచారం చేయడం జరిగింది.దేవాలయం కు సంబంధించి ఆర్థికపరమైన హార్థికపరమైన సమస్యలు వచ్చినప్పుడు ముందుండి పరిష్కరించడంలో నా వంతు పాత్ర స్థానిక పూజారులకు దేవాదాయ శాఖ సిబ్బందికి కూడా తెలుసు కొన్ని సందర్భాలలో ఆర్థికంగా కూడా ముందుండి సహకరించడం జరిగిందని నిత్యం దైవ కార్యక్రమాల్లో పాల్గొనే ఆలోచనతో ఉన్న నాకు దేవాలయ కమిటీ చైర్మన్ స్థానం కల్పించి అవకాశం ఇప్పించినటువంటి గౌరవ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారికి మరియు కొండా సురేఖ కు కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి సూచనల మేరకు వారి ఆదేశాల మేరకు భక్తుల అభిప్రాయాలతో మమేకమై దేవాలయ అభివృద్ధికి నేను నాతో పాటుగా డైరెక్టర్లు గా నియమితులైన నా సోదరీ సోదరులు అందరం కలిసి కృషి చేస్తామని తెలిపారు.

## పద్మశాలి యువజన సంఘం ఉపాధ్యక్షులుగా రాజేశం నియామకం



**గజ్వేల్ జనవరి 02(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గంధముల రాజు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి యువజన సంఘం రాష్ట్ర కార్యవర్గంలో గజ్వేల్ కు చెందిన తలకొక్కుల రాజేశం ను రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు,ఈ సందర్భంగా గురువారం తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు రాజకుమార్, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు గంధమల్ల రాజు తలకొక్కుల రాజేశంను అభినందించి పద్మశాలి సంఘానికి ఎన్నో సేవలు చేయాలని మునుముందు ఇంకా పెద్ద పదవులు అలంకరించాలని గజ్వేల్ పద్మశాలి సంఘానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

## గజ్వేల్ ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 20 మందికి 14,000/- వేల రూపాయల జరిమానా




**గజ్వేల్ జనవరి 02(మన వార్త ప్రతినిధి జీ మురళి)**గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, మరియు ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా, 20, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా ఈరోజు గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీమతి ప్రియాంక, మేడమ్ గారి ముందు హాజరుపరచగా విచారణ చేసి 20 మందికి ? 14,000/-వేల రూపాయల జరిమాన విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, గజ్వేల్



**గజ్వేల్ జనవరి 02(మన వార్త ప్రతినిధి జీ మురళి)** గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నేడు కళాశాల సిపిడిసి (కాలేజ్ ప్లానింగ్ అండ్ డెవలప్మెంట్ కౌన్సిల్ ) మెంబర్ తలకొక్కుల లక్ష్మణ్ గారు కళాశాలకు ఎనిమిది క్రాంప్టన్ ఫ్యాన్లు డొనేట్ చేశారు అంతేకాకుండా ఈ సందర్భమున లక్ష్మణ్ గారు మాట్లాడుతూ కళాశాలలో చదివే విద్యార్థినీలలో ఎవరైతే ఎక్కువ మార్కులు పొందుతారు వారికి ( ఒక్క గ్రూప్ లో ఒక్కరికి ) సిల్వర్ మెడల్స్ అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. అనిత అబ్రహం గారు మాట్లాడుతూ కళాశాలకు విద్యార్థినిలకు విద్యాపరమైన ఎలాంటి అవసరానికైనా ముందుండే మంచి మనసున్న వారని కొనియాడారు. మీ కుటుంబానికి ప్రభుత్వం మహిళా కళాశాల ఎప్పుడు రుణపడి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్తానిక కౌన్సిలర్ తలకొక్కుల దుర్గాప్రసాద్, తలకొక్కుల కృష్ణకాంత్, కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ శ్రీమతి కమలా క్రిస్టియన్, శ్రీమతి బి శ్రీలత, అక్కడ మీకు కోఆర్డినేటర్ డాక్టర్ జయరాజు, అధ్యాపకురాలు డాక్టర్ శోభారాణి, కళాశాల సూపరిండెంట్ ఎస్ రమేష్, సీనియర్ అసిస్టెంట్ అర్. శ్రీధర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు,పాత్రికేయులు సహకరించాలి



**-నూతన సంవత్సరంలో జిల్లాను..**

**-అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్...**

**ములుగు జనవరి మనవార్త**

రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాలతో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, తాము చేస్తున్న కార్యక్రమాలకు ప్రజలు పాత్రికేయులు సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.అన్నారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గతంలో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేశారని, జిల్లాలోని పర్యటక రంగాన్ని ప్రపంచవ్యాప్తంగా ఆకట్టుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. క్రింది స్థాయి అధికారుల నుండి జిల్లా స్థాయి అధికారి వరకు మంచి పనులతో పాటు అనుకోకుండా కొన్ని తప్పుడు పనులు చేసే అవకాశం ఉంటుందని ఇలాంటి విషయాలను పాత్రికేయులు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులు కుటుంబాల పోషణతో పాటు ప్రజా సేవ చేయాలని తపనతో ప్రభుత్వ ఉద్యోగ విధులు నిర్వహిస్తారని, తాను సైతం కలెక్టర్ కాక ముందు ప్రైవేట్ కంపెనీలో నెలకు ఆరు లక్షల 50 వేల రూపాయల వేతనంతో పని చేశానని ప్రజలకు సేవ చేయాలనే తపనతో కలెక్టర్ ఉద్యోగంలో చేరానని వివరించారు. జిల్లాలో మూతపడిన బిల్ట్ ఫ్యాక్టరీని తిరిగి తెరిపించడానికి ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకోగా, దానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందని అన్నారు. జిల్లాలో 4 వందల ఎకరాల స్థలంలో పలు పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవడంతో పాటు ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో విద్యను బలోపేతం చేయడానికి సిఎస్ఆర్ నిధులతో గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థిని విద్యార్థులకు నూతన పరిజ్ఞానంతో బోధన అందించడం జరుగుతున్నదని, జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి జిల్లా యంత్రాంగం ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతుందని వివరించారు. జిల్లాలో ప్రజలు ఎలాంటి సమస్యలకు గురైన పాత్రికేయులు తన దృష్టికి తీసుకురావాలని తాను నిత్యం అందుబాటులో ఉంటానని దివాకర టి.ఎస్. తెలిపారు.పాత్రికేయుల సమావేశంలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఎండి. రఫిక్, జూనియర్ అసిస్టెంట్ కే.శంకర్ తదితరులు పాల్గొన్నారు.


## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి లకు ప్రేరణ కార్యక్రమం




**గంభీరావుపేట జనవరి 2 మన వార్త ప్రతినిధి**

గంభీరావుపేట్ లయన్స్ క్లబ్, ఆధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమం ఏర్పాటుచేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో మండలానికి సంబంధించిన, ప్రభుత్వ ప్రైవేటు, అమ్మ పాఠశాలల్లో, పదవ తరగతి చదువుతున్న సుమారు 400 మంది, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి వక్తలుగా ఇంపాక్ట్ ఫౌండేషన్ నుండి ఎల్ఐసి, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్, అప్పన్న వెంకట్రావ్ ,కుతడి తిరుపతి ,సయ్యంసాయిబాబు,ఆవులసుధాకర్,పరశురామ్,తేజస్విని ,పాల్గొన్నారు .వివిధ పాఠశాలల విద్యార్థులకు పదవ తరగతి,పరీక్షలకు సన్నద్ధం కావటం వారికి గల అపోహల పై అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ గంగారామ్ ,మరియు వివిధపాఠశాలలప్రధానోపాధ్యాయులు,లయన్స్ డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ చైర్ పర్సన్ పయ్యావుల రామచంద్రం, గంభీరావు పేట్ లయన్స్ ప్రెసిడెంట్ నేవూరి కమలాకర్ రెడ్డి,సెక్రటరీ ,నరసింహ రాజు,కోశాధికారి గొల్లపల్లి నాగరాజు గౌడ్ ,లక్కీ రెడ్డి సంతోష్ రెడ్డి,చెపూరి కిషన్, దోమకొండ ఏళ్ళం పోతుల నారాయణ,పర్శరములు,స్వామి, పాల్గొన్నారు.

# మను స్థపంతో విద్యార్థి ఆత్మహత్య



**గంభీరావుపేట జనవరి 1 మన వార్త ప్రతినిధి** మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన చింతకింది శివ కిషోర్ సత్యనారాయణ వయసు 16 ,వయసు అదే గ్రామానికి చెందిన అంబటి హరిబాబు, కందుకల నవీన్ గెరిగంటి రాకేష్, కాసారం ప్రవీణ్ సోమరపు నివాస్ అనువాళ్లు పిలిచి చదువుతున్న అమ్మాయితో మాట్లాడవద్దని తీవ్రంగా కొట్టినారు తన క్లాస్ మెంట్ అని చెప్పిన వినకుండా కొట్టినారు, అట్టి దెబ్బలు భరించలేక అబ్బాయి ఏడుస్తూ వాళ్ళ అమ్మకి చెప్పినాడు అమ్మాయి తల్లి కూడా శివ కిషోర్ ను శివ కిషోర్ తల్లి సున్నితని పిలిపించి ఇష్టం వచ్చినట్లు తిట్టింది .అట్టి అవమానం భరించలేక శివ కిషోర్ ఇంట్లో ఉరి వేసుకొని చనిపోయినాడు అని మృతుని తల్లి చింతకింది సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించామని ,ఎస్సై ఒక ప్రకటనలో తెలిపాడు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను కలిసిన.రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 2 ( మనవార్త ప్రతినిధి)** నూతన సంవత్సరం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను.రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి నూతనసంవత్సరశుభాకాంక్షలు తెలిపారు గురువారం రాత్రి కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ను.కొత్వాలతోపాటు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జి యుగంధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వై వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఆర్ రాజేంద్రప్రసాద్, జిల్లా షటిల్ బాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ సావిత్రి జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సభ్యులు వి వాసు, కె రాజ్ కుమార్.తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలి..



**-ఎన్ టి ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ యాదవ్...**

**జమ్మికుంట, జనవరి 02( మన వార్త ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని (ఎన్ టి ఎస్ ఎఫ్ )నవ తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ యాదవ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం పూర్తి అయిన ఇప్పటివరకు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు సొంత భవనాల నిర్మాణం చేపట్టకపోవడం ప్రభుత్వం వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల మొసలి కన్నీరు కారుస్తూ పేద విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతు విద్యార్థుల జీవితాలను తుంగలో తొక్కుతుందని అన్నారు. రేపటి తరానికి విద్యార్థులకు విద్యను అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సంవత్సరకాలంలో విద్యారంగ సమస్యల పైన గాని పెండింగ్ లో ఉన్న అద్దె భవనాల బకాయిల చెల్లింపుల గురించి గానీ, నూతన భవన నిర్మాణాల గురించి గానీ అసెంబ్లీలో ప్రస్తావించకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి విద్యార్థుల పట్ల గాని విద్యారంగం పైన గాని చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా సొంత భవనాలను నిర్మించి రేపటి తరానికి విద్య రంగాన్ని గొప్ప స్థాయిలో చూపించాలని హెచ్చరించారు.సొంత భవనాల నిర్మాణం చేపట్టకపోతే రాష్ట్ర స్థాయిలో ఉద్యమ కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు.

## సివిల్ సప్లై హమాలీల ఎగమతి దిగుమతుల రేట్లు ఒప్పందాన్ని తక్షణమే అమలు చేయాలి



**జనవరి 02బీ హన్మకొండ జిల్లాబీ పరకాల మండలంబీ(మన వార్త ప్రతినిధి శనిగరపు రమేష్)**

సివిల్ సప్లై హమాలీల ఎగుమతి దిగుమతి రేట్ల ఒప్పందం ప్రకారం జీవో విడుదల చేసి పెరిగిన రేట్లు 2024 జనవరి నుంచి సంవత్సర కాలం ఏరియర్స్ చెల్లించాలని సివిల్ సప్లై కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్నారు.కాబట్టి ప్రభుత్వం తక్షణమే మీరు డిమాండ్లను పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అల్ హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈరోజు అంబేద్కర్ భవనం పక్కన ఉన్న సివిల్ సప్లై గోదాం వద్ద కార్మికుల సమ్మె ను ఉద్దేశించి ఆయన మాట్లాడారు...హమాలీల వేతనం వెంటనే అమలు చేయకపోవడంతో 2025 జనవరి 1నుండి రాష్ట్రవ్యాప్తంగా సివిల్ సప్లై మరియు జిసిసి హమాలీల కార్మికుల ఎగుమతి దిగుమతి రేట్ల ఒప్పందం 2023 డిసెంబర్ తో ముగిసింది 2024, 2025 నూతన రేట్ల ఒప్పందాన్ని కోసం హమాలీ కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో ప్రభుత్వానికి అనేక దఫాలుగా విన్నవించిన నేపథ్యంలో నూతన రేట్లు మరియు ఇతర సమస్యల పరిష్కారానికి 10 నెలల తర్వాత 03-10-2024 న అన్ని కార్మిక సంఘాల సమక్షంలో చర్చలు జరిపి ఎగుమతి దిగుమతి నూతన రేట్లు ప్రస్తుతం ఉన్న 26/- నుండి 29 రూపాలుగా అనగా 3/- రూపాయలు పెంచారు. ఈ పెరిగిన రేట్లు 2024 జనవరి నుండి అమలు చేస్తామని ఏరియాస్ తో సహా చెల్లిస్తామని,మహిళా కార్మికులకు గోధుమల సామర్థ్యాన్ని బట్టి ప్రస్తుతం ఇస్తున్నా వేతనం పైన 1000/-అదనంగా పెంచుతామని, బోనస్ 6,500 నుండి 7500కు,యూనిఫామ్ స్టిచ్చింగ్ చార్జి 1300 నుండి 1600 వరకు,దసరా పండుగ సందర్భంగా ఇచ్చే స్వీట్ బాక్స్ కి 800 నుండి 900 వరకు సివిల్ సప్లై హమాలీల వలె జెసిసి హమాలీలకు పిఎఫ్ సౌకర్యం కల్పిస్తామని ఇతర సమస్యల పరిష్కరిస్తామని కమిషనర్ సంబంధిత అధికారులు అంగీకరించడం జరిగింది. పై హామీలన్నీ వారం రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చిన సివిల్ సప్లై అధికారులు మూడు నెలలు గడిచిన ఒప్పందం ప్రకారం నేటికీ కనీసం జీవో విడుదల చేయలేదు. గత ఒప్పందాల సందర్భంలో చర్చలు జరిగిన తర్వాత జీవో విడుదల చేసి వెంటనే పెరిగిన రేట్ల ప్రకారం ఏరియర్స్ అందించడం జరిగేది. కానీ గత ఒప్పందాలకు భిన్నంగా సంవత్సరం కాలం గడిచిన నేటికి హమాలీల సమస్యల పైన రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం హమాలీలను ఆర్థికపరంగా నష్టపరచడమే తప్ప మరొకటి కాదు అని ఆయన అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా తక్షణమే ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేనియెడల ఈ సమయంలో మరింత ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో హమాలీ మేస్త్రి కుక్కల మల్లయ్య, రాజబోయిన కోటి, ఆకుల సుధాకర్,కన్నబోయిన కుమార్,బోయిని కట్టయ్య, కొలుపుల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ప్రవేట్ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు



**ములుగు జనవరి 2 మనవార్త**

ములుగు జిల్లాలోని నిరుద్యోగ యువతీ,యువకులకు ములుగు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఈజిఎంఎం ఎంప్లాయ్మెంట్ జనరేషన్ మార్కెటింగ్ మిషన్ ద్వారా తేదీ 07 జనవరి 2025 నాడు పి ఎస్ ఆర్ గార్డెన్స్ సోమలగడ్డ క్రాస్ రోడ్ చల్వాయి,గోవిందరావుపేట మండలం,ములుగు జిల్లా నందు అర్హత ఆసక్తి గల యువతకు వివిధ ప్రైవేటు కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ములుగు తెలియజేసినారు. ఈ యొక్క మెగా జాబ్ మేళా మంత్రివర్యులు శ్ దానసరి అనసూయ సీతక్క పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్ మంత్రివర్యులు చేప్రారంభోత్సవం చేసి జిల్లాలో గల నిరుద్యోగ,యువతీ యువకులు పదవ తరగతి నుండి పీజీ వరకు ఉత్తీర్ణత అయిన వారికి వివిధ 50 ప్రైవేటు కంపెనీల నందు నేరుగా ఉద్యోగాలు కల్పిస్తూ, 30 శిక్షణ ఇస్తూ అనంతరం ఉద్యోగ అవకాశం కల్పించే సంస్థలు ములుగు మెగా జాబ్ మేళాకు హాజరై వివిధ సెక్టార్లు అనగా ఐటీ సెక్టర్, నెట్వర్క్ ఇంజనీర్, బ్యాంకింగ్ సెక్టార్ ,ఫార్మసీ మెకానికల్ ఇంజనీర్, నెట్వర్క్ ఇంజనీర్, క్వాలిటీ ఇంజనీర్, క్వాలిటీ మెకానికల్ ఇంజనీర్, అసెంబ్లీ ఆపరేటర్ ఎం. ఐ .ఎస్. ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్ రిలేషన్షిప్ ఎగ్జిక్యూటివ్ ఫైనాన్స్ ఇంటర్న్షిప్, ఆడిట్ అసిస్టెన్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్, మిషన్ ఆపరేటర్, జూనియర్ అసిస్టెంట్, ఫీల్డ్ టెలికాలర్, కస్టమర్ సేల్స్, సెక్యూరిటీ గార్డ్, సేల్స్ ఆఫీసర్, స్కాన్ కోడ్ అసిస్టెంట్, డెలివరీ బాయ్స్ మొదలగు సుమారు 15000 ఉద్యోగాలను ప్రైవేట్ సంస్థల ద్వారా భర్తీ చేసి రాష్ట్రంలోని వివిధ పట్టణ ప్రాంతాలలో నెలకొని ఉన్న ప్రైవేటు కంపెనీలలో ములుగు జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకుల ద్వారా ఈ యొక్క ఖాళీలను భర్తీ చేస్తున్నట్లు కంపెనీ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ కు తెలియజేసినారు.మెగా జాబ్ మేళా అవకాశాన్ని ములుగు జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని యొక్క కుటుంబానికి తోడ్పాటుగా ఉండి సమాజంలో ఒక గౌరవప్రదంగా గుర్తింపుతో జీవించాలని కోరారు.

## రాష్ట్ర అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మన్ పోదాం వీరయ్య ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన

# జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 2 ( మన వార్త ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్ )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాష్ట్ర అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మన్ పోదాం వీరయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న మరియు మహిళా కాంగ్రెస్ జిల్లా, బ్లాక్, టౌను,మండల్, నాయకురాలు కార్యకర్తలు వీరయ్య గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

## రామోజీపేట విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులు పంపిణీ...




**ఇల్లంతకుంట జనవరి: 02 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు )**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం రామోజీపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులందరికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ శర్మ తన స్వంత డబ్బులతో ఏకరూప స్పోర్ట్స్ దుస్తులను కొనుగోలు చేసి గురువారం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన బిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము రమేష్ చేతులు మీదుగా దుస్తులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శోభారాణి,ఉపాధ్యాయులువేణు,సంపత్,లావణ్య,నిర్మల,ఊర్మిల,గ్రామస్తులు సుధాకర్ శర్మను అభినందించారు.

## రాజన్న సేవలో "ప్రజాప్రశ్న దినపత్రిక" సీఈఓ గౌటి రామకృష్ణ



**వేములవాడ జనవరి 2 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ని గురువారం "ప్రజాప్రశ్న దినపత్రిక"సీఈఓ, తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి గౌటి రామకృష్ణ వారి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు ముందుగా స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడె మొక్కులు చెల్లించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేసి, స్వామివారి శేష వస్త్రం కప్పి లడ్డూ ప్రసాదాలు అందజేశారు.వారి వెంట వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు వొడ్యాల వేణు ఉన్నారు.

## వైకుంఠధామం అభివృద్ధి పనులు ప్రారంభం..



**జమ్మికుంట, జనవరి 02( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట పట్టణంలో గల వైకుంఠధామం అభివృద్ధి కోసం 50 లక్షల నిధులతో అభివృద్ధి పనులను గురువారం మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ తమ పాలకవర్గం ఏర్పడినప్పటి నుండి సిసి రోడ్లు, డ్రైనేజీలు , మురికి కాలువలు,శ్మశానవాటికలు అభివృద్ధి చేశామని తెలిపారు. ప్రతి వార్డులో తమ కౌన్సిలర్లు అందరూ నాడు- నేడు అనే విధంగా ప్రతి ఒక్కరూ తమ వార్డుల అభివృద్ధికి ఎంతగానో కృషీ చేశారని చెప్పారు.అనాథ మృతదేహాలను,సొంత ఇల్లు లేని వారు గాని కర్మ కార్యక్రమాలు పూర్తి అయ్యే వరకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. అదే విధంగా ప్రైవేటుపరమైన ఈ స్మశాన వాటికను మున్సిపల్ వారికి అప్పగించిన డాక్టర్ రాజేశ్వరయ్య ను, చందా విశ్వనాథం ను ఇందులో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరిని అభినందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ ఆయాజ్,స్థానిక కౌన్సిలర్ భోగం సుగుణ, కౌన్సిలర్లు దయ్యాల శ్రీనివాస్, గాజుల భాస్కర్,బచ్చు శివశంకర్,దిడ్డి రాము,బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రప్రభుత్వం అక్రెడిటేషన్ కార్డుల జారీ లో తీవ్ర జాప్యం చేస్తుంది



**-జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించా...**

**-తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి : గౌటి రామకృష్ణ**

**వేములవాడ జనవరి 02 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

వేములవాడ : దక్షిణ కాశీగా పేరు గాంచిన, ప్రముఖ ప్రసిద్ధ శైవక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దర్శనార్థమై గురువారం విచ్చేసిన "తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం''రాష్ట్ర ప్రధానకార్యదర్శి,"ప్రజాప్రశ్న దినపత్రిక" సీఈఓ గౌటి రామకృష్ణ దర్శనం అనంతరం వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు,సీనియర్ జర్నలిస్టు వొడ్యాల వేణు రామకృష్ణ ను కలిసి, రాజన్న చిత్రపటాన్ని అందజేసి, నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల అక్రెడిటేషన్లను జారీ చేయకుండా తీవ్ర జాప్యం చేస్తోందని,సత్వరమే నూతన అక్రెడిటేషన్ కార్డులను పారదర్శకంగా, అవినీతికి తావులేకుండా జారీ చేయాలని,జర్నలిస్టుల పలు సమస్యలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

## నవ సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైనది



**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాన్...**

**-మనం' తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ..**

**వేములవాడ ,జనవరి,02, (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

ప్రజల శ్రేయస్సును ఆకాంక్షిస్తూ నవ సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర చాలా కీలకమైనదని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.గురువారం "మనం" తెలుగు దిన పత్రిక 2025వ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా "మనం" పత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సయ్యద్ అలీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్,ఆది శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి ఘనంగా సన్మానించారు.అనంతరం ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి నిత్యం తమ వార్తా కథనాలతో ప్రజలను చైతన్యవంతం చేస్తూ జర్నలిస్టులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని కొనియాడారు.ముఖ్యంగా సమాజంలో జరుగుతున్న అవినీతి,అక్రమాలను వెలికితీస్తూ సామాజిక సమస్యలపై కూడా జర్నలిస్టులు ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు అండగా నిలబడాలన్నారు.ప్రభుత్వాలు, ప్రజలకు వారధిగా నిలిచే జర్నలిస్టులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు.ప్రజా సమస్యలపై "మనం" దినపత్రిక అందిస్తున్న వార్తా కథనాలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్, వివిధ పత్రికల సీనియర్ పాత్రికేయులు, జిల్లా మనం పత్రిక పాత్రికేయులు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో గెలుపొంది వచ్చినవారే నా వాళ్లు...



**-మెరుగైన వైద్యం విద్య అందిస్తాం మంత్రి పొన్నం ప్రభాకర్...**

**సైదాపూర్: జనవరి 2( మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా వచ్చిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ,2025 సంవత్సరంలో అంత మంచే జరుగుతుందని హుస్నాబాద్ గౌరవాన్ని మరింత పెంచుతాతని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పార్టీ బలోపేతం పై పని చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గెలవాలని , సర్పంచ్ లుగా ఎన్నికల్లో పోటీ చేసే వారు గ్రామాల్లో కష్టపడి పని చేయాలని, విద్యా ,వైద్యం సాగునీరు అందించడంలో తొలి ప్రాధాన్యత కాంగ్రెస్ పార్టీ చేసిందని, ఫ్లడ్ ఫ్లో కెనాల్ ద్వారా చిగురు మామిడి, సైదాపూర్ మండలాలకు సాగు నీరు అందించే బాధ్యత నాదిఅని ఆయన అన్నారు. ప్రజా పాలన లో ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గ్రామగ్రామాన ప్రతి ఇంట్లో అవగాహన కల్పించాలని ఇప్పటికే ఇచ్చిన మాట ప్రకారం రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెందుతుందని, 55 వేల ఉద్యోగాలు భర్తీ మరియు మహిళలకు ఆర్టీసీ లో ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,500 రూపాయలకి గ్యాస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరుగుతుందని అర్హులకు తప్పకుండా ఇందిరమ్మ ఇల్లు, ఇంకా కొత్త రేషన్ కార్డులు, సంక్రాంతి కి రైతు భరోసా, రైతులు పండించిన సన్న వడ్లకి 500 బోనస్,ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరిగిందని, పాఠశాల విద్యార్థులకు డైట్ చార్జీలు అలాగే నాణ్యమైనటువంటి మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఉద్యోగులు తమ జీతం కోసం ఎదురుచూడాల్సి వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ వచ్చాక ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తారీకు నే జీతాలు బ్యాంకులో పడుతున్నాయని, యువత కోసం ఇప్పటికే గ్రామాల్లో ఓపెన్ జిమ్ ల నిర్మాణం జరుగుతుందిని, హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసీ తాగునీటికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. నియోజకవర్గంలో మెరుగైన విద్య వైద్యం అందించే బాధ్యత నియోజకవర్గ ఎమ్మెల్యేగా నాది అని ఆయన హామీ ఇచ్చారు.కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఏం చేసిందో ప్రజలు ఆలోచించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మిట్టపల్లి కిష్టయ్య , సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్ర నాయక్



**మహబూబాబాద్ జిల్లా,జనవరి02(మనవార్త ప్రతినిధి)**

తిరుమల శ్రీవారి దర్శనం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి ని కుటుంబసమేతంగా కలిసి స్వామివారి ప్రసాదం అందజేసిన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్., ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## డైరీ క్యాలండర్ ఆవిష్కరణ..డైరీ క్యాలండర్ ఆవిష్కరణ..



**జమ్మికుంట, జనవరి 02( మన వార్త ప్రతినిధి):**

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని స్థానిక ఎస్ టి ఓ కార్యాలయంలో గురువారం సూపరిండెంట్ కూతాడి ప్రభాకర్ డైరీ మరియు క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ గౌరవాధ్యక్షులు కట్ట నాగభూషణాచారి మాట్లాడుతూ టా ప్ర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ఆర్టీసీ మరియు సింగరేణి కార్మికుల కొరకు పోరాటం చేస్తున్న ఏకైక సంస్థ అని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ఎన్పీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం తాను మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి తక్షణమే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.నూతన పి ఆర్ సి ని జూలై 2023 నుండి అమలు చేయాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు అమలు చేయకపోవడం సరియైన విధానం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అమలు చేస్తూ పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఆర్టీసీ,సింగరేణి కార్మికులకు కనీస పెన్షన్ 15 వేలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమములో జమ్మికుంట శాఖ అధ్యక్షులు గరిగ చంద్రయ్య, గౌరవాధ్యక్షులు శీలం మల్లేశం, హుజురాబాద్ శాఖ ట్రెజరరీ మండల వీరస్వామి, నాయకులు మారేపల్లి మొగిలయ్య, ముక్క ఐలయ్య, మేక మల్ల సుధాకర్, శీలం సారా భద్ర స్వామి, ఎండి హసన్, శీలం దేవదాసు, ఖాజా మొయినుద్దీన్, బొల్లి సమ్మయ్య, కడారి విజయలక్ష్మి, ఎం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ దవాఖానా లో ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా శస్త్ర చికిత్సలు. రోగులకు ప్రభుత్వ ఆసుపత్రి పై భరోసా కల్పిస్తున్నవైద్యులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 2 ( మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ప్రభుత్వ దావఖానాలో ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా వైద్యులు వైద్యాన్ని అందిస్తూ శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నారు . కొత్తగూడెం గొల్లగూడేనికి చెందిన 41 సంవత్సరాలు వయసు గల మహిళకు కుడిచెవి నొప్పితో బాధపడుతూ జనవరి ఒకటో తేదీన ప్రభుత్వ వైద్యులను సంప్రదించగా.వైద్యులు పరీక్షలు నిర్వహించి, సిఎస్ఓఎమ్ అనే వ్యాధిగా గుర్తించారు.మరుసటి రోజు రెండో తేదీన నేడు మాస్తోడెక్టమి , ట్రైమ్యాప్నోప్లాస్టీ అనే ఆపరేషన్ నిర్వహించి, శాస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ శస్త్ర చికిత్సలో డాక్టర్ సందీప్ అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ హేమంత్ సీనియర్ రెసిడెంట్, డాక్టర్ నమ్రత ట్యూటర్, అనిస్తిస్య వైద్యులు అనుస్తిస్య అనేస్టేసియా వైద్యులు డాక్టర్ మురళీకృష్ణ, రమేష్, స్టాప్ నర్సింగ్ ఆఫీసర్స్ దుర్గ, సాయి, ఓటి అసిస్టెంట్ పవన్,కోటి ,అనిల్ పాల్గొన్నారు.

## డోకూరి ప్రభాకర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన వంశీచంద్ రెడ్డి



**జనవరి 2 మన వార్తా ప్రతినిధి**

పడకల్ గ్రామవాసులు తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి సోదరుడు కీర్తిశేషులు నరేందర్ రెడ్డి అకాల మరణం చెందడం జరిగింది విషయం తెలుసుకొని ప్రభాకర్ రెడ్డి ని కుటుంబ సభ్యులను పరామర్శించిన మరియు పడకల్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గౌన్ కుమారుడు మరణించినందువలన అతని కుటుంబాన్ని అతన్ని పరామర్శించడం జరిగింది సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు మరియు కల్వకుర్తి మాజీ శాసనసభ సభ్యులు శ్రీ చల్లా వంశీ చంద్ రెడ్డి ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి మోహన్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాటా నరసింహ ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి జిల్లా కార్యదర్శి రవీందర్ యాదవ్ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నకేశవులు మండల మైనార్టీ అధ్యక్షులు ఆరిఫ్ మండల ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు శంకర్ మాజీ సర్పంచ్ శ్రీశైలం యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు జనార్దన్ రెడ్డితలకొండపల్లి గ్రామ అధ్యక్షులు రమేష్ యువజన కాంగ్రెస్ నాయకులు రవి కిరణ్ రెడ్డి జూలపల్లి శ్రీను శేఖర్ పవన్ తదితరులు పాల్గొనడం జరిగింది

## ప్రైవేట్ ఆసుపత్రులు జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ



**జమ్మికుంట, జనవరి 02( మన వార్త ప్రతినిధి):**
డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రులను (రిషిక పిల్లల హాస్పిటల్, వనిత స్కిన్ క్లినిక్) లను డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వార్డులను మరియు ఫార్మసీ గదులను తనిఖీ చేసి,ఆసుపత్రుల్లో అందుతున్న సేవలు గురించి ఆరా తీశారు. పేషెంట్స్ కు సరైన సౌకర్యాలు కల్పించాలని వారికి ఎటువంటి ఇబ్బందులకు గురి చేయరాదని ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించకూడదని ప్రభుత్వ నిబంధనలకు లోబడి వైద్యం అందించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.అలాగే ధర్మారం పల్లె దవాఖానను సందర్శించి ధర్మారంలో జరుగుతున్న వందరోజుల టీబీ నిక్షయ్ శివిర్ కార్యక్రమాన్ని ప్రార్యవేక్షించారు. టిబి నిక్షయ్ శివిర్ కార్యక్రమాలు తప్పనిసరిగా చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. సమయపాలన పాటించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని వైద్య సిబ్బందిని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ విజయ్ కుమార్,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యాం నాయక్,డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్వైజర్ అరుణ, టిబి సూపర్వైజర్ దేవేందర్ రెడ్డి,ల్యాబ్ సూపర్వైజర్ చదువు కిరణ్, ఏఎన్ఎం కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాటకు కట్టుబడిన బిజెపి మండల అధ్యక్షులు ఘంటా అశోక్



**గంభీరావుపేట జనవరి 2 మన వార్త ప్రతినిధి**
తెలంగాణ తొలి వీరనారి చాకలి ఐలమ్మ యొక్క జయంతి సందర్భంగా రజక సంఘం గంభీరావుపేట ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో పాల్గొని చాకలి ఐలమ్మ యొక్క విగ్రహానికి మెట్లు మరియు చుట్టూ రేలింగును ఏర్పాటు చేస్తానని మాట ఇచ్చి నేడు నెరవేర్చారు చాకలి ఐలమ్మ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు తెలుసుకునేలా గంభీరావుపేటలో ఏర్పాటు చేసినటువంటి ఐలమ్మ విగ్రహానికి గతంలో మెట్లు లేకుంటే జయంతికి గాని వర్ధంతి గాని చాలా ఇబ్బంది అవుతుందని రజక సంఘం వారు తెలియజేయగా వెంటనే స్పందించి ఆ యొక్క విగ్రహానికి అవసరం ఉన్నంత మెట్లు మరియు రేలింగును ఏర్పాటు చేస్తానని మాట ఇచ్చి నేడు చేయించడం జరిగినది ఇందుకుగాను రజక సంఘం వారు సంతోషం వ్యక్తం చేశారు.

## గేమ్ చేంజర్ మూవీ గురించి ఆసక్తికరమైన విషయాలను
# చెప్పిన సెన్సార్ బోర్డు మెంబర్స్




తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఇప్పటివరకు చాలామంది హీరోలు మంచి విజయాలు సాధిస్తూ ముందుకు దూసుకెళ్తున్న విషయం మనకు తెలిసిందే. ఇక ఈ సినిమాకు సంబంధించిన కొన్ని వార్తలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఇప్పటికే ఈ సినిమాకి సంబంధించిన చాలా విషయాలు సోషల్ మీడియాలో ప్రతి ప్రేక్షకుడిని అలరిస్తున్నాయి. నిజానికి గేమ్ చేంజర్ సినిమాతో రామ్ చరణ్ 1500 కోట్ల కలెక్షన్లను రాబడతాడంటు సినిమా యూనిట్ గట్టి నమ్మకాన్ని పెట్టుకుంది.ఇక ఏది ఏమైనా కూడా యూ బై ఏ సర్టిఫికెట్ తో వస్తున్న ఈ సినిమాను చూడడానికి యావత్ ఇండియన్ సినిమా అభిమానులందరు ఆసక్తి ఎదురు చూస్తున్నారు. మరి ఈ సినిమాలో రామ్ చరణ్ ప్రేక్షకులను ఎలా మెప్పించబోతున్నాడు అనేది తెలియాలంటే ఈనెల 10 వ తేదీ వరకు వెయిట్ చేయాల్సిందే... ఇక తనదైన రీతిలో సత్తా చాటుకుంటూ ముందుకు దూసుకెళు_న్న ఈ స్టార్ హీరో భారీ విజయాన్ని సాధిస్తాడా? లేదా అనేది కూడా తెలియాల్సి ఉంది.

## నిరుపేదల ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ ఉచిత వైద్య శిబిరం



**జనవరి 2 మన వార్త ప్రతినిధి.**
కడ్తాల్ గ్రామంలో విజయవంతమైన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరంఉప్పల చారిటబుల్ ట్రస్ట్ జరుపుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉచిత వైద్య శిబిరాలుకడ్తాల్ గ్రామపంచాయతీలో గురువారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలకు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని మాజీ విద్యాశాఖ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఐపీఎస్ అధికారి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల వెంకటేష్. గిడ్డంగుల చైర్మన్ రజిని సాయి చంద్, కడ్తాల్ మాజీ జడ్పీటిసి దశరథ్ నాయక్, డిసిసిబి చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా తలకొండపల్లి మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు కంబాల పరమేష్, మాజీ సర్పంచ్ ఎల్.ఎన్. రెడ్డి, కొమ్ము శ్రీనివాస్ యాదవ్ లతో కలిసి వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంలో వైద్యులు ఉప్పల అఖిల్ పరీక్షలు చేసి అనంతరం అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజల కోసం ఉచితంగా నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్య శిబిరాలను ప్రజలు సద్వినియోగపరచుకొని ఆరోగ్యంగా జీవించాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 652 మందికి పైగా రోగులను పరీక్షించి మందులు అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గంప శ్రీను, శ్రీనివాస్ రెడ్డి, వగ్గు మహేష్, సురిగిమల్ల శేఖర్, తుడుం శ్రీశైలం, కొప్పు కృష్ణ, నర్సింహ్మా, రామచంద్రయ్య, సిద్దిగారి సురేష్, మార్చ శేఖర్, పాండు, జగదీష్, తిరుపతి, సందీప్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం



**జనవరి 2 మన వార్త ప్రతినిధి**
కల్వకుర్తి మున్సిపాలిటీకి కేటీఆర్ గత ప్రభుత్వం లో మంజూరు చేసిన 10 కోట్ల టి యు ఎఫ్ ఐ డి సి నిధులలో భాగంగా 13 వ వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అదేవిధంగా పనులను నాణ్యతగా మరియు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జనార్దన్ రెడ్డి, మాజీ చైర్మన్ శ్రీశైలం, వైస్ చైర్మన్ షాహెద్ , కౌన్సిలర్లు సైదులు గౌడ్, తహేర్ అలీ, నాయకులు రామస్వామి, ప్రదీప్, మల్లేష్, వెంకటేష్,జకీర్, మొహ్మద్, మరియు కాలని వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## సుగుణాకార్ రావు పై అభిమానం చాటుకున్న నిరుపేద వికలాంగుడు ఓదెల నరేష్




**వేములవాడ జనవరి 02 (మన వార్త ప్రతినిధిదెబ్బట్టి ప్రవీణ్ )**
ఎం ఎల్ సి అభ్యర్థి సుగుణాకార్ రావు కి వేములవాడ రాజన్న నూతన సంవత్సరా క్యాలెండర్ ను నిరుపేద వికలాంగుడు ఓదెల నరేష్ సుగుణాకార్ రావుకు అందించారు.కరీంనగర్ గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన నిరుపేద వికలాంగుడు ఓదెల నరేష్ గురువారం రోజున ఎమ్మెల్సీ అభ్యర్థి సుగుణాకార్ రావు మీద ప్రేమభిమన%శీ%తో గురువారం రోజున వారికి ఫోన్ చేసి కరీంనగర్ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి వేములవాడ రాజన్న క్యాలెండర్ ను ముచ్చటగా మూడోసారి క్యాలెండర్ ను ఈ రోజు అందించారు. ప్రతి సంవత్సరములాగానే ఈ సంవత్సరము కూడా సుగుణాకార్ అన్నకు ఇవ్వడం జరిగింది అతి త్వరలోనే ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి టెంపుల్ లో సుగుణాకర్ అన్న పేరు మీద ముడుపు కడతానని వికలాంగుడు ఓదెల నరేష్ దైవ సాక్షి ప్రమాణం చేశాడు.

## రిలీజ్ కి రెడీ అవుతున్న మోహన్ లాల్ 1000 కోట్లు




మోహన్ లాల్ హీరోగా శ్రీకర్ మూవీ మేకర్స్ పతాకంపై కాసుల రామకృష్ణ (శ్రీధర్), శ్రీకరగుప్త, సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం “1000 కోట్లు. గతంలో “100 కోట్లు”వంటి హిట్ చిత్రాన్ని నిర్మించిన కాసుల రామకృష్ణ ప్రస్తుతం “1000 కోట్లు” చిత్రాన్ని నిర్మిస్తున్నారు.ప్రస్తుత ఈ చిత్రం కేరళ లో డబ్బింగ్ పూర్తి చేసుకుంది. ప్రస్తుతం రీ రికార్డింగ్ జరుపుకుంటుంది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత కాసుల రామకృష్ణ మాట్లాడుతూ” మలయాళంలో సూపర్ హిట్ అయిన చిత్రాన్ని తెలుగులో 1000 కోట్లు పేరుతో విడుదల చేయుటకు సన్నాహాలు చేస్తున్నాము. మోహన్ లాల్ సరసన కావ్య మాధవన్ హీరోయిన్ గా నటిస్తుంది.మరో విశేషమేమిటంటే ప్రముఖ సీనియర్ ఆర్టిస్ట్ నాగ మహేష్ మోహన్ లాల్ కు వాయిస్ ఓవర్ ఇచ్చారు.ఈ చిత్రానికి ప్రముఖ పీఆర్ ఓ వీరబాబు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. రీ రికార్డింగ్ కార్యక్రమాలు ముగించుకుని చిత్రాన్ని జనవరి ఎండింగ్ లో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నాం అని అన్నారు. మోహన్ లాల్, కావ్య మాధవన్, తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: రాతీష్ వేగ, డిఓపి: ప్రదీప్ నాయర్. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: బాసింశెట్టి వీరబాబు కాగా నిర్మాతలు: కాసుల శ్రీకర్ గుప్తా, కాసుల రామకృష్ణ.